# సర్వే సిబ్బందికి సహకరించాలి తప్పుడు సమాచారం ఇవ్వొద్దు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 06(వుదయం ప్రతినిధి)సర్వే సిబ్బందికి సహకరించాలని,
తప్పుడు సమాచారం ఇవ్వొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం గణపురం మండలం 3వ వార్డు, భూపాలపల్లి మండలం కృష్ణ కాలనిలో సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక్క కుటుంబాన్ని వదల కుండా వివరాలు సేకరణ చేయాలని సూచించారు. కుటుంబ వివరాలు చెబితే ఏదో జరుగుతుందనే అపోహ వద్దని వివరాలు గోప్యతగా ఉంచుతామని అన్నారు. బుధ గురువారాల్లో రెండు రోజుల పాటు గ్రామ పంచాయతి, మున్సిపాలిటీలో సమగ్ర ఇంటింటి కుటుంబ జాభితా సర్వే చేయనున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ఒక్క ఇంటిని కూడా వదల కుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. 6వ తేది 7 వరకు హౌస్ లిస్టింగ్ సర్వే చేస్తామని, తదుపరి 8వ తేదీ నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. 8వతేదీ నుంచి సమగ్ర సర్వే మొదలవుతుందని, ఈ రెండు రోజులు ఎన్యుమరేటర్లు ఇంటింటికి స్టిక్కర్ అంటించే కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. 8 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్ లెట్ లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, సమాచారంలో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు. పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 12 మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీ కలిపి మొత్తం 1,31,030 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 993 ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి 934 మంది ఎన్యూమరేటర్లు, 101 మంది సూపర్ వైజర్లను నియమించామని తెలిపారు. గణన ప్రక్రియకు నియమించిన మండల, నియోజకవర్గ, జిల్లా ప్రత్యేక అధికారులకు, సూపర్ వైజర్లుకు, ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్ వాడి, విఓఎస్ సిబ్బంది సర్వే ప్రక్రియకు వినియోగిస్తున్నామని తెలిపారు. సర్వే వివరాలను ఏరోజు కారోజు డేటా ఎంట్రీ చేసేందుకు జరుగుతందని, ఇందుకు సంబంధించి డేటా ఎంట్రీ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలాల్లో, నియోజకవర్గాల్లో సర్వే పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించామని, క్షేత్రస్థాయిలో సర్వే తీరు పరిశీలిస్తారని, ఏదేని సమస్య వస్తే జిల్లా అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సర్వేలో ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత, విద్యావివరాలు, ఉద్యోగ, ఉపాధి, భూములు, రిజర్వేషన్లతో పొందిన ప్రయోజనాలు, వలస వెళ్లినవారి వివరాలు సేకరణ జరుగుతుందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కుల అంశాలను ప్రధానంగా ఈ సర్వేలో గుర్తించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా సర్వేలో ఎలాంటి అపోహాలకు గురికావద్దని ప్రజలకు సూచించారు. సర్వే అంతా గోప్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డిఓ, నియోజకవర్గ నోడల్ అధికారి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, శ్రీనివాస్, ఎంపీడీఓ భాస్కర్, సూపర్ వైజర్ ఉష, ఎన్యూమరేటర్ సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):మండలం మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోలా సంపత్ – అనూష ల కూతురై రవిత్రేణి నూతన వస్త్ర ఫలపుష్పలంకరణ కార్యక్రమం లో పాల్గొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. వీరి వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నహిమ, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్ల స్వామి, బుచ్చిరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు నీ సత్కరించిన కాసిపేట మండల ఆదివాసి నాయకులు

కాసిపేట నవంబర్ 6 (వుదయం విలేకరి)ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఆదివాసి దండారి లకు గత ప్రభుత్వం ప్రతి ఏటా 10 వేల రూపాయలు అందిస్తుండగా ఈ ఏడాది ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని దండారి లకు కోటి యాభై లక్షలు మంజూరు చేయించడంతో ప్రతి దండారి కి 15 వేల రూపాయల చొప్పున అందాయి ప్రత్యేక చొరవ చూపి కృషి చేసిన ఆదివాసి ముద్దు బిడ్డ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి ధన్యవాదాలు తెలిపిన కాసిపేట మండల ఆదివాసి నాయకులు ఆడ జంగు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి వెడ్మా కిషన్ ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆత్రం జంగు తుడందెబ్బ గౌరవ అధ్యక్షులు ,కనక గోవర్ధన్ ఉపాధ్యక్షులు, సోయం సూరు ఉపాధ్యక్షులు మడావి రాజశేఖర్ తదితరులు



# వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ జరుపాలి...

## సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



కోరుట్ల నవంబర్ 06 (వుదయం ప్రతినిధి) రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడ్డా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు బుధవారం జిల్లా కేంద్రంలో వృద్ధుల ఆత్మహత్యలు–పిల్లల వేధింపులు అభద్రత నివారణ అన్న అంశం పై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు జిల్లాలోని జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో చాట్లపల్లి గంగారాం అనే వృద్ధుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై విచారణ జరపాలని పోలీసులను కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు ఈసమావేశంలో రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుల న్యాయవాది హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఆత్మహత్యల వంటి భాదాకర నిర్ణయం తీసుకొని తమ జీవితానికి ముగింపు కోరుతున్న వారిలో ఎక్కువ మంది వృద్ధులే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుత కాలంలో వారి పోషణను కొందరు కొడుకులు కొడళ్లు కూతుర్లు పట్టించుకోక పోవడం వయోవృద్ధులైన తల్లిదండ్రులను హింసకు గురి చేయడం బలవంతంగా వారి ఆస్తులను తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వంటి విపరీత ధోరణులు కన్పిస్తున్నాయన్నారు పలువురు నిరాదరణకు గురైన వయోవృద్ధులు తమ అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నారని కౌన్సెలింగ్ చేస్తే కొందరు ఆదరిస్తున్నారని మరి కొందరు వినక పోతే జిల్లాలోని జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి డివిజన్ల ఆర్డీవోల వద్దకు వారిని తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు ఆర్థిక ఆరోగ్య సమస్యల ఒత్తిళ్లతో వృద్ధులు తీరని అభద్రతకు గురవుతున్నారని నివారించడానికి వారిని ఆదరిస్తూ జాగ్రత్తగా చూసుకోవడం వారి కొడుకులు కొడళ్లకు కూతుర్లకు వారి పిల్లలతో సహా అందరి పవిత్ర కర్తవ్యమన్నారు సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి బలమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం అత్యవసరమని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ల దృష్టికి తీసుకుపోయామన్నారు వారు సానుకూలంగా స్పందించారన్నారు కేంద్ర ప్రభుత్వం 2019 లో పెట్టిన వయోవృద్ధుల సంరక్షణ చట్టంలో ప్రయోజకర సవరణలను రాజకీయాల కతీతంగా వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదానికి అన్ని పార్టీలు కృషి చేయాలన్నారు వృద్దాప్య జనాభా నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి ఆరోగ్య వ్యవస్థకు కొత్త రూపమివ్వాల్సిన అవసరం ఉందని సీనియర్ సిటిజన్స్ కు బ్యాంకులు ప్రభుత్వ కార్యాలయాలు పోలీస్ స్టేషన్లలో రవాణా వ్యవస్థల వద్ద ఎక్కువ కాలం నిలబెట్టి ఉంచడం మన దేశ నాగరిక విలువలకు వ్యతిరేకమని వారికి సహకారాలు అందించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారనే విషయాన్ని గుర్తు చేశారు ఈసమావేశంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి బొల్లం విజయ్ ఎండి యాకుబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు కొయ్యడ సత్యనారాయణ సీనియర్ న్యాయవాది పి సతీష్ రాజ్ మానాల కిషన్ సింగం గంగాదర్ నారాయణ భూమయ్య నక్క ఇంద్రయ్య కండ్లే గంగాదర్ దుబ్బేశం సయ్యద్ యూసుఫ్ ఎండి ఎక్బాల్ జాఫర్ కాలగిరి గంగారెడ్డి కన్నాపురం సుధాకర్ సంజీవ రావు పబ్బా శివానందం రాజ్ మోహన్ లక్ష్మీనారాయణ ఎండి సైఫోద్దీన్ హరి ప్రసాద్ యాదవ్ ఉప్పుగల్ల మురళి మహిళా ప్రతినిధులు శ్రీమంజరి జలజ పద్మ లక్ష్మీ జిల్లా డివిజన్ వివిధ మండలాల సీనియర్ సిటిజన్స్ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి...

## 16 వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి...



కోరుట్ల నవంబర్ 06(వుదయం ప్రతినిధి) సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరుట్ల మున్సిపల్ పరిధిలోని 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి వార్డు ప్రజలను కోరారు బుధవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు ఆదేశాల మేరకు వార్డులో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా చూసేందుకు ఈ సర్వే చేపడుతున్నారన్నారు ప్రభుత్వ పథకాలు పొందని వారు పొందే వారిని గుర్తించడం ద్వారా అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు ఈ సర్వేలో అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాలని వార్డు ప్రజలను కోరారు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు పది సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను దోచుకుందని ఆరోపించారు ఇల్లు లేని పేదలకు కచ్చితంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు రూ 5 లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు ఈకార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జగదీశ్వర్ ఆర్పి పావని అంగన్వాడీ టీచర్ ప్రభ కాంగ్రెస్ యూత్ నాయకులు బలిజ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట...

**కులాల వద్ద నాణ్యమైన స్టార్టర్లు ఫీజులు స్టార్టర్ డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలి...**

**టీజీ ఎన్పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ సాలిమా నాయక్**



కోరుట్ల నవంబర్ 06(వుదయం ప్రతినిధి) టీజీ ఎన్పీడీసీఎల్ సూపరెండెంట్ ఇంజనీర్ సాలిమా నాయక్ ఆధ్వర్యంలో కోరుట్ల రూరల్ సెక్షన్ పరిధిలోగల మోహన్ రావు పేట బుధవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు ఫీజులు స్టార్ట డబ్బాలు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని అలాగే లో వోల్టేజ్ సమస్య రాకుండా ప్రతి ఒక్క రైతు కెపాసిటర్లను అమర్చుకోవడం తప్పనిసరి అని సూచించారు విద్యుత్ పరంగా ఏమైనా సమస్య ఉంటే మీ దగ్గరలో ఉన్న విద్యుత్ అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు కులాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయరాదని తద్వారా రైతులు పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలని ఎక్కడైనా ప్రమాదం సంభవించే చోటు ఉంటే మీ దగ్గరలోని సంబంధిత అధికారులకు వెంట వెంటనే తెలపాలన్నారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి గంగారాం కోరుట్ల టౌన్ ఏడిఈ అంజన్ రావు కోరుట్ల రూరల్ ఏఈ శ్రీనివాస్ సెక్షన్ విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రతినిధులు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# సర్వేలో తప్పులు లేకుండా వివరాలను నమోదు చేసుకోవాలి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 06(వుదయం ప్రతినిధి)
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగనన సర్వేలో ప్రజలు తమ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసుకోవాలని మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు అన్నారు బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పన ఆధ్వర్యంలో చేపట్టిన కులగణన సర్వేలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా కోట రాజబాబు మాట్లాడుతూ ఏ ఒక్క కుటుంబాన్ని వదల కుండా వివరాలు సేకరణ చేయాలని సూచించారు. కుటుంబ వివరాలు చెబితే ఏదో జరుగుతుందనే అపోహలు ఉంచుకోవద్దని అన్నారు. నేడు అధికారులు ప్రతి ఇంటికి తిరిగి హౌస్ లిస్టింగ్ సర్వేనిర్వహించి స్టిక్కర్లు పంపిణీ చేయడం జరిగిందని గురువారం, శుక్రవారం రెండు రోజుల పాటు అధికారులు సమగ్ర ఇంటింటి కుటుంబ జాభితా సర్వే చేయనున్నట్లు తెలిపారు. అపోహలు లేకుండా సరైన సమాచారాన్ని సర్వేలో నమోదు చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, అదికారులు మహేష్, శ్రీనివాస్, ఫరీద్ ఖాన్, రమేష్. సంతోష్, కేసర్ సింగ్, పాల్గొన్నారు

# సీతమధుల ఎంగేజ్మెంట్ కు హాజరైన మాజీ ఎంపీపీ వేములపల్లి.





ఖానాపురం నవంబర్ 6 వుదయం ప్రతినిధి. మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు
మల్యాల మధుకర్ రావురజిని దంపతుల కుమార్తె ఎంగేజ్మెంట్ కు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు హాజరై నూతన జంట సీత (సీతామాలక్ష్మి) మధు (మాధవరావు)లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్,
మాజీ సొసైటీ డైరెక్టర్ కొండ్ల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే లాల్ సాబ్, ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, నాయకులు మారగాని లింగయ్యగౌడ్, పులిగిల్ల నాగరాజు, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి.

బెజ్జూర్ నవంబర్ 6 (వుదయం ప్రతినిధి )బెజ్జూర్ మండలంలో కుల గణన సర్వే సక్రమంగా జరిగేలా చూడాలని తహసిల్దార్ ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బుధవారం ఆదివాసి కొలవార్ సేవా సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేశారు.అనంతరం ఆదివాసి కొలవార్ సేవా సంఘం బెజ్జూర్ మండల అధ్యక్షులు పెద్దల సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరిన్ని నేపథ్య వివరాల సేకరణ బుధవారం నుంచి ప్రారంభం అవుతుంది. ఆదివాసి కోలవార్ తెగ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. మా కోలవార్ కులంకు చెందిన వారందరి వివరములు ఒకే విధంగా ఉండేటట్లు ఎన్యుమారెటర్లకు తగు సమాచారం ఇచ్చి మా కులగణన సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం 56 ప్రధాన ప్రశ్నలతో 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలు ఖరారు చేసిందని వారు అన్నారు. రాష్ట్రంలోని ఉన్న ఆదివాసి తెగలు తమ ఆస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం ఏ తెగకు అ తెగ గుర్తింపు ఉంచోవాలని ముఖ్యంగా ఆదివాసీ కొలవార్ ఉన్న తెగ జనాభా కులగణన సర్వేలో తప్పనిసరిగా పాల్గొనలని మరియు ఆదివాసి కోలవార్ నాయకులు, ఉద్యోగ సంఘాలు, విద్యావంతులు, మహిళలు, యువకులు ఈ బాధ్యత తీసుకోని సర్వేలో కోలవార్ అని రయించలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బెజ్జూర్ మండల ఉపాధ్యక్షులు మనేపెల్లి మల్లేష్, కొమురం భీం జిల్లా సహాయక కార్యదర్శి పోల్క వెంకటేష్, నాయకులు బుర్రి భీమేష్, మేకల రాజు, గొర్రిపెల్లి రామయ్య తదితరులు పాల్గొన్నారు.


## బీసీ కులగణన ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి



అలంపూర్ నవంబర్ 6 (వుదయం ప్రతినిధి )ఐజ మున్సిపాలిటీ కేంద్రంలోని 19వ వార్డు నందు బీసీ కులగణన ప్రభుత్వ అధికారులతో కలిసి 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కులగణన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తప్పుడు సమాచారాన్ని ఇవ్వకుండా సరైన సమాచారాన్ని అధికారులకు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో అన్ని సామాజిక వర్గాలకు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అన్ని రంగాల్లో ప్రజలకు కావలసినటువంటి ప్రభుత్వ పథకాలను తెచ్చే విధంగా ప్రభుత్వం పనిచేయడానికి మంచి అవకాశం గా భావిస్తూ ప్రతి ఒక్కరు కులగణనలో తప్పకుండా తమ కుటుంబ సమాచారాన్ని ప్రభుత్వ అధికారులకు అందించాల్సినటువంటి బాధ్యత ప్రతి పౌరుడుగా అందరి బాధ్యతగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఐజ మున్సిపాలిటీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి. వీరన్న, అధికారులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

గద్వాల నవంబర్ 6 (వుదయం ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం యందు 2024 సంవత్సరం బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం 6 -11- 2024 బుధవారం గ్రామస్తులు, గ్రామ పెద్దలు, భక్తులు, దేవాదాయశాఖ పర్యవేక్షణ అధికారిని వెంకటేశ్వరమ్మ, గద్వాల డివిజన్ సమక్షంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్. పురేందర్ కుమార్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టగా 13 నెలల 15 రోజులకు గాను హుండీ లెక్కింపు యందు నోట్ల లెక్కింపు ద్వారా రూ"9,21,610 రూపాయలు, నాణెముల లెక్కింపు ద్వార 57,612 రూపాయలు ఆదాయం వచ్చినదని మొత్తం హుండీ లెక్కింపు ఆదాయం రూ"9,79,222=00 లు వచ్చినదని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్ పురేందర్ కుమార్ తెలియజేశారు.

## బింగిదొడ్డి చెరువులో చేపపిల్లలు వదిలిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప



అలంపూర్ నవంబర్ 6 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో బుధవారం అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ శేక్షావలి ఆచారి, జిల్లా మత్స్యశాఖ అధికారి షకీలభాను చేతుల మీదుగా బింగిదొడ్డి చెరువులో చేప పిల్లలు వదులు కార్యక్రమంలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పర్చర్ల కుమార్, కౌన్సిలర్ దేవరాజు, మధు, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ధరేన్న, మత్స్యకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు, యాజమాన్యం కుమ్మక్కుతో ఇతనాల్ ఫ్యక్టరీ నిర్మాణం

## జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



అలంపూర్ నవంబర్ 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలోని చిన్న ధన్వాడ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, గ్రామాల ప్రజలు పెద్దఎత్తున ఇతనాల్ ఫ్యక్టరీ నిర్మాణం పనులను వెంటనే ఆపివేయాలని నిరసన తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం చిన్న ధన్వాడ గ్రామంలో నిర్మించబోయే ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్పరిణామాలు భవిష్యత్ తరాలను నాశనం చేస్తాయని తెలిపారు. అయినప్పటికీ అధికారులకు లంచాలు ఇచ్చి, తప్పుదోవ పట్టించి వ్యవసాయ యోగ్యమైన భూముల్లో ఫ్యాక్టరీ తెచ్చుకున్నారు. ఇక్కడున్నవి చక్కటి నల్ల రేగడి భూములు. చిన్నధన్వాడకు, పెద్ద ధన్వాడకు కిలోమీటర్, రెండు కిలోమీటర్ల రేడియస్‌లోనే ఉన్నాయి. జనావాసాల మధ్య ఫ్యాక్టరీ వేయడం పర్యావరణానికి వ్యతిరేకం అని అన్నారు. మనుషుల సంచారం, జంతుజీవజాలం లేనిచోట ఈ ఫ్యాక్టరీలను వేసుకోవాలని తెలిపారు. 20 కిలోమీటర్ల రేడియస్‌లో ఎలాంటి ఊర్లు ఉండకూడదు. ప్రస్తుతం ఇక్కడి ఊర్లన్నీ తుంగభద్ర నీటిపై ఆధారపడ్డాయి. కింద తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం నీళ్లు కూడా లేకుండా పోతాయి. ఫ్యాక్టరీ ఏర్పాటైతే మనుషులకు కాన్సర్, ఊపిరితిత్తులు పాడావుతావి, చర్మరోగాలు, సంతానలేమి, జెన్యూపరమైన రోగాలు, అదేవిధంగా ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాలు తుంగభద్రలో కలిపితే పది, పదిహేను పల్లెల్లో తాగునీరు దొరకదని అన్నారు. ప్రధానంగా అలంపూర్ పరివాహక ప్రాంతాల్లో కూడా పదుల సంఖ్యల్లో గ్రామాలకు తుంగభద్ర నుంచి తాగునీరు అందుతోంది. సుంకేశుల వద్ద కెసి కెనాల్‌లోనూ ఈ వ్యర్థాలు కలిపే అవకాశముంది. ఈ కెసి కెనాల్ వాటర్‌ను డ్రింకింగ్ వాటర్‌గా చాలాచోట్ల వినియోగిస్తున్నారు. జలశయాలు కూడా నింపుకుంటున్నారు. తెలంగాణతో పాటు కర్నూల్, కడప ఈ రెండు జిల్లాలకు కూడా ఫ్యాక్టరీ వల్ల ప్రమాదం ఉంటుంది. తుంగభద్ర కృష్ణ నదికి ఉపనది. సంగమేశ్వర వద్ద తుంగభద్ర నీళ్లు కూడా కృష్ణా నదిలో కలిసిపోతాయి. దీంతో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో నీటి కలుషితం ఏర్పడుతుంది. ఫ్యాక్టరీ ప్రారంభ దశలో ఉంది కాబట్టి పూర్తిగా నిలిపివేయాలి ఇక్కడి నుంచి ఎత్తివేయాలి, లేకపోతే తీవ్ర ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ విషయంలో ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కూడా హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామ పెద్దలు, రైతులు, బీజేపీ రాజోలి మండలం అధ్యక్షులు సంజీవరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉప అధ్యక్షులు రాజశేఖర్ శర్మ, అయిజ మండలం బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ, కంపాటి భగత్ రెడ్డి, భీమన్న, మహేష్, తిరుపతి తదితరులు పాలుగోన్నారు.

## లేపాక్షి రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ నవంబర్ 6 (వుదయం ప్రతినిధి)

అలంపూర్ నియోజకవర్గంలోని ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడు బుధవారం ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామం నందు ఉన్న (ఎన్ ఎచ్ - 44 )టోల్ ప్లాజా దగ్గర భాస్కర్ రెడ్డి, లోకారెడ్డి ల్ నూతన లేపాక్షి రెస్టారెంట్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చల్లా అగస్త్య రెడ్డి, హరినాథ్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేలో తప్పులు లేకుండా అతి జాగ్రత్తగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



గద్వాల నవంబర్ 6 (వుదయం ప్రతినిధి)ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధిత అధికారులు తప్పులు లేకుండా అతి జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. బుధవారం గద్వాల పట్టణంలోని నల్లకుంట, వీవర్స్ కాలనీ, వడ్ల వీధి, అలాగే ధరూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించ బడకుండా మొత్తం 1126 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక వంట గది ఆధారంగా ఒక కుటుంబంగా భావించి సర్వే నిర్వహించాలని, అంతేగాక పెళ్లిళ్లు అయినప్పటికీ అందరూ ఒకే గృహంలో ఉన్నట్లయితే ఒకే కుటుంబంగా లెక్కించాలని ఎన్యుమేరేటర్ లకు కలెక్టర్ సూచించారు. ఖాళీగా ఉన్న గృహాలకు కూడా వెకెంట్ అనే స్టిక్కర్ తప్పనిసరిగా వేయాలన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. గ్రామ కార్యదర్శులు అంగన్వాడీలతో పాటు ఉదయం తమ విధులు నిర్వహించుకున్న అనంతరం ఎస్జిటి లు కూడా మధ్యాహ్నం నుండి సర్వేలో పాల్గొంటున్నారని అన్నారు. సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ, జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, మండల స్పెషల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరంతరం పోరాటం చేస్తాం

## బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



అలంపూర్ నవంబర్ 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రం లోని జూనియర్ కళాశాలల బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య కమిటీలు వేయడం జరిగింది. బీఆర్ఎస్వి కమిటీల ద్వారా విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రపూరిత మోసాలని ప్రశ్నిస్తాం అని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ ల పైన పోరాడుతాం అని అన్నారు. మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలలో యువ వికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్య భరోసా కార్డు ఏమైంది అని ప్రశ్నించారు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఎప్పుడు నిర్మిస్తారని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని నమ్మించి డీఎస్సీ అభ్యర్థులను నిండా ముంచిందని తెలిపారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కినారు. గురుకులాల్లో మౌలిక వసతులను గాలికి వదిలేసినారని విమర్శించారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులు పది పాస్ అయితే 10000, ఇంటర్ పాస్ అయితే 15000, డిగ్రీ పాస్ అయితే 25000, పీజీ పాస్ అయితే 50,000, పీహెచ్డీ పాస్ అయితే ఐదు లక్షలు ఇస్తామన్నారు వాటి సంగతి ఏమైందని అన్నారు. ప్రతి మండలంలో ఇంటర్నెట్ స్కూల్ నిర్మిస్తామన్నారు దాని సంగతేమైందని డిమాండ్ చేశారు. జాబ్ కాలండర్ అన్నారు అది జోకు క్యాలెండర్ గా ఉంది దాంట్లో పస లేదని విమర్శించారు. సాంఘిక సంక్షేమ హాస్టల్లో, 1023 గురుకుల లో మౌలిక వసతులు తక్షణమే కల్పించాలని తెలిపారు. గ్రూప్-1లో జీవో 29 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐజ మండల కేంద్రంలో బాయ్స్ గర్ల్స్ కాలేజ్ హాస్టల్స్ నిర్మించాలి, డిగ్రీ కళాశాల ను, బి.ఎడ్ కళాశాలను, ఐటిఐ కళాశాలను, పాలిటెక్నిక్ కళాశాలను, టిటిసి కళాశాలను ఏర్పాటు చేయాలి మరియు ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి రవాణా సౌకర్యం కల్పించాలి, అదేవిధంగా ఐజ మండల కేంద్రంలో బస్ పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.పై హామీలను నెరవేర్చే వరకు పోరాటం చేస్తాం అని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రెసిడెంట్ తిరుమలేష్, హరిహర జూనియర్ కళాశాల ప్రెసిడెంట్ మహేష్, ఆరోరా జూనియర్ కాలేజీ ప్రెసిడెంట్ ఉపేంద్ర గౌడ్, కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు మత్తలి, టౌన్ అధ్యక్షులు మాల వీరేష్, రాజు, ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## హౌస్ హోల్డ్ సర్వేను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగ రావు



అలంపూర్ నవంబర్ 6 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నర్సింగ రావు బుధవారం ఉప్పల్, ఉత్తనూర్ గ్రామాలలో జరుగుచున్న హౌస్ హోల్డ్ సర్వే పరిశీలించడం జరిగింది. అదేవిధంగా ఉప్పల్ గ్రామంలో చేబట్టబోయే నర్సరీ సందర్శించారు. హౌస్ హోల్డ్ సర్వేలో ఎలాంటి పొరపాటు లేకుండా సర్వే నిర్వహించవలెనని ఎనిమరేటర్లకు చెప్పడం జరిగింది. ఒకే ఇంట్లో ఇద్దరు లేక ముగ్గురు అన్నదమ్ములు నివసిస్తుంటే వారికి వేరువేరుగా వంట చేసుకుంటే వారిని సపరేట్గా నమోదు చేయవలెను. లేకుంటే ఒకే ఇంటిగా పరిగణించవలెనని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## దేవస్థానం నూతన షెడ్డు నిర్మాణానికి 50 వేలు రుపాయలు విరాళము



గద్వాల నవంబర్ 6 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కే టి. దొడ్డి మండలం లోని శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన షెడ్డు నిర్మాణానికి కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా గాజులపాడు గ్రామానికి చెందిన అనికెత్ రెడ్డి తండ్రి విక్రమ్ సింహా రెడ్డి 50 వేలు రుపాయలు నూతన షెడ్డు నిర్మాణానికి దేవాలయ పెద్దలకు అందజేయడం జరిగింది. వారికి ఎల్లవేళలా శ్రీశ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని దేవాలయ అర్చకులు, దేవాలయ పెద్దలు, దేవాలయ సిబ్బంది కోరడం జరిగింది.

# భారత్ మాల రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



గద్వాల నవంబర్ 6 (వుదయం ప్రతినిధి) మంగళవారం గట్టు మండలోని తప్పెట్ల మోరుసు, అరగిద్ద గ్రామంలో భారత్ మాల నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హైవే అథారిటీ అధికారులతో రహదారి నిర్మాణం సంబంధిత భూముల వివరాలను, భారత్ మాల రహదారి మ్యాపింగ్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా రైతుల భూములకు సర్వీస్ రోడ్లు, కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిగణనలోకి తీసుకోని సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన కనెక్టివిటీ అందిస్తామని అన్నారు. నిర్మాణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత రాణి, ఎన్.హెచ్.ఎ.ఐ ఇంజినీర్ సురేందర్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్టేషన్కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం భరోసా కల్పించాలి

## మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్

బెల్లంపల్లి, నవంబర్06 (వుదయం ప్రతినిధి)పోలీస్టేషన్కు వచ్చే బాధితుల ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ అన్నారు.బుదవారం సాధారణ తనికల్లో భాగంగా మాదారం పోలీస్టేషన్, తాండూర్ సర్కిల్ కార్యాలయం ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్లు రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను సిఐని అడిగి తెలుసుకున్నారు. అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేయాలని




ప్రమాదాలు ఎక్కవ జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి పోలీసు అధికారులు రెవెన్యూ రవాణా,నేషనల్ హైవే అథారిటీ, గ్రామ పంచాయతీ, రోడ్డు భవన్ ల శాఖ వారి సమన్వయంతో ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్స్, రిఫ్లెక్టర్స్, స్టడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, తాండూర్ సిఐ కుమార స్వామి, మాదారం ఎస్ఐ సౌజన్య, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి.

కోదాడ టౌన్ నవంబర్ 6(వుదయం )ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే రెండవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అసోసియేషన్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక కోర్టు ఆవరణలో బార అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె. మూర్తి ఆధ్వర్యంలో సమావేశానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సమావేశంలో నూతనంగా వచ్చిన చట్టాలపై న్యాయవాదులకు అవగాహన కల్పించడంతోపాటు న్యాయవాద వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ బాధ్యులు బొమ్మగాని శ్రీనివాన్, కోదాడ బాధ్యులు గట్ల నరసింహారావు,మురలి, రమేష్, రాజారామ్, శ్రీధర్ పాలేటి నాగేశ్వరరావు అబ్దుల్ రహీం ఈదుల కృష్ణయ్య రంజాన్ పాషా చలం, మంద



వెంకటేశ్వర్లు,రంగారావు,సీతారామరాజు, మల్లికార్జున్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ముందు డబల్ బెడ్ రూమ్ బాధితుల ఆందోళన

కోదాడ టౌన్ నవంబర్ 6(వుదయం )

కోదాడ పట్టణంలో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, అర్హులైన లబ్ధిదారులకు అందించాలంటూ ఆర్డిఓ కార్యాలయం ముందు డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు నిరసన చేపట్టి డిఎఓకి వినతి పత్రం అందజేసారు. గత ప్రభుత్వం డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి అర్హులైన లబ్ధిదారులందరికీ, ఇళ్ళ పట్టాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెజవాడ శ్రావణ్ , 20వ వార్డు కౌన్సిలర్ బెజవాడ శిరీష మాట్లాడుతూ




ఎంతో ప్రతిష్టాత్మకంగా కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, పేద ప్రజలకు అందజేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కిరాయి ఇళ్లలో ఉండలేక, ఇటు కిరాయి ఇళ్లకు డబ్బులు కట్టలేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పంపిణీ చేయకపోతే వేల మందితో కోదాడ పట్టణంలో మహా ధర్నా చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శం

## రైతు సంక్షేమాన్ని విస్మరించిన గత ప్రభుత్వం

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలి



ఎండపల్లి,నవంబర్ 06(వుదయం విలేఖరి): రైతు సంక్షేమంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని, రైతులు మద్దతు ధర కోసం ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండలంలోని రాజారాంపల్లి, గుల్లకోట, సహకార సంఘ పరిధిలోని చర్లపల్లి కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం కోతల పేరుతో రైతులను నిలువునా మోసం చేసిందని, రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఇప్పటికే రెండు లక్షల రుమాఫీతో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,ఏపీఎం చంద్రకళ ,సహకార సంఘం చైర్మన్ గుడా రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పిసిసి అధికార ప్రతినిధి, మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గెల్లు శేఖర్, తాజా మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, సంగ రమేష్, గాజుల విజయ్, గేల్లు శ్రీనివాస్, పూదరి రమేష్, సోమిశెట్టి రమేష్, గాజుల లక్ష్మణ్,బంద్ర గంగాధర్, హలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహితపై హత్యాయత్నం చేసిన వ్యక్తి అరెస్ట్

కోదాడ టౌన్ నవంబర్ 6(వుదయం) వివాహిత పై హత్యాయత్నం చేసిన ఘటన మంగళవారం కోదాడ పట్టణంలో చోటు చేసుకున్నది.బుధవారం కోదాడ సీఐ రాము పట్టణ పోలీస్ స్టేషన్లో ఈ ఘటన పై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోదాడ కి చెందిన శివగామి రేణుక వైద్య పరీక్షలు నిమిత్తం నయా నగర్ లో ఉంటున్న ఆర్ ఎం పి కొండపల్లి బాబు వద్దకు వచ్చిందని ఇదే అదనుగ భావించిన ఆర్.ఎం.పి ఆమెతో అసభ్యకరంగా ప్రవర్తించాడని ఈ విషయమై రేణుక భర్త సతీష్ ఆర్ఎంపీని అనేకసార్లు ప్రవర్తన మార్చుకోమని హెచ్చరించిన వినకుండా ఆమే ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఆర్.ఎం.పి బాబు లైంగికంగా అనుభవించడానికి ప్రయత్నం చేయగా ఆమె తిరస్కరించడంతో తన వద్ద తెచ్చుకున్న కత్తితో ఆమెను గొంతు కోసి చంపడానికి ప్రయత్నం చేశాడనీ అక్కడే ఉన్న రేణుక భర్త సతీష్ అడ్డుకోగా అక్కడ నుంచి పారిపోగా బాధితురాలు రేణుకను చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రి కి,తరువాత సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.రేణుక భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు



చేసి బాబు ను అరెస్టు చేసినట్లు రిమాండ్ కు పంపినట్లు టౌన్ సీఐ రాము తెలిపారు.

## ఎర్రవరం ఆలయ నిర్మాణానికి రూ.50,116 విరాళం అందించిన దాతలు



కోదాడ రూరల్ నవంబర్ 6(వుదయం )

కోదాడ మండల పరిధిలోని ఎర్రవరంలో గల దూళ్లగుట్ట బాల ఉగ్ర లక్ష్మీనర్సింహాస్వామి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండల పరిధిలోని మక్కపేటకు చెందిన నెల్లూరి రమేష్-మాలతీ దంపతులు రూ.50,116 విరాళాన్ని బుధవారం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు దాతలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కట్టా పూర్ణచంద్రావు నాగేంద్రమ్మ దంపతులు. సాహితీ, లాస్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్సై గా భాద్యతలు చేపట్టిన మల్లేశం

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( వుదయం ): జగిత్యాల పట్టణ ట్రాఫిక్ ఎస్సై గా బుధవారం పూర్తి స్థాయి భాద్యతలు మల్లేశం చేపట్టినారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.



# అది అలా పనితీరు ఉండాలి

## మంత్రి సుభాష్ కు సీఎం చంద్రబాబు ప్రశంసలు

హైదరాబాద్,నవంబర్06(వుదయం ప్రతినిధి): పార్టీ ఆదేశాల మేరకు పని తీరు మార్చుకుని క్రమశిక్షణ కలిగిన నాయకుడిలా ముందుకు సాగాలని మంత్రి సుభాష్ కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కితాబు ఇచ్చారు లిరాష్ట్ర రాజధాని అమరావతిలో ఈరోజు జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈరోజు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారులి లిరావయ్య సుభాష్ స్వల్ప కాలంలో వాటర్ నమోదు శాతాన్ని 90% దాటించి యువ నాయకుల సత్తా చూపించావు.. అలా కసిగా పనిచేయాలి అంటూ ప్రోత్సహించారు. ఇదే దూకుడుతో పనిచేస్తే నీకు మంచి భవిష్యత్తు ఉంటుంది.. అంటూ చంద్రబాబు కితాబు ఇచ్చారులి. లిమంత్రివర్గంలో యువతకు ప్రాధాన్యత ఇచ్చింది కూడా అందుకే అంటూ ప్రశంసించారు. మంత్రి సుభాష్ రామచంద్రపురం నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సీఎం దృష్టికి వివరించారు. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించు కుంటామని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబు స్పందిస్తూ రామచంద్రపురం నియోజవర్గంలో ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, స్వల్ప కాలంలో ఊహించని రీతిలో వాటర్ నమోదు 90 శాతం పైగా పెంచేందుకు కృషి చేసిన మంత్రి సుభాష్ ను అభినందించారు. యువకులైన మీలో ఉత్సాహం నింపేందుకు బాధ్యత గల సీఎంగా నా ప్రోత్సాహం, సహకారం, అవసరమైతే అప్పుడప్పుడు గద్దింపులు కూడా ఉంటాయని చమత్కరించారు. ప్రభుత్వ%శీ% అమలు చేసే అభివృద్ధి సంక్షేమం ప్రజలకు తెలిసేలా ప్రజా ప్రతినిధులు అంతా సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు



## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన ఓల్డ్ హై స్కూల్ విద్యార్థి



జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( వుదయం ): ఈనెల 8 నుండి హైదరాబాదులో జరగబోయే రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ అండర్ 14 బాల బాలికల పోటీలకు ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల్ లో 8వ తరగతి చదువుతున్న టీ అక్షిత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు అక్షిత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాస్కెట్బాల్ టీంకు కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయులు ఆనందరావు సూర్య ప్రకాష్ శ్రీనివాస్ పద్మ విద్యాదేవి సురేందర్ మల్లికార్జున్ అరుణ సంజీవయ్య సుమలత ప్రముఖ వ్యాపారవేత్త అశోక్ అక్షిత్ కు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనేందుకు అవసరమైన ఒక జత షూస్ ను అందజేశారు

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

ఆదాయం 9,79,222=00 రూ



(గద్వాల నవంబర్ 06 వుదయం ప్రతినిధి )జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం యందు 2024 సంవత్సరం బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం బుధవారం రోజు అనగా తేదీ: 6 -11- 2024 బుధవారం రోజున గ్రామస్తులు, గ్రామ పెద్దలు, భక్తులు ఆధ్వర్యంలో దేవాదాయశాఖ పర్యవేక్షణ అధికారిని వెంకటేశ్వరి గద్వాల డివిజన్ సమక్షంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్ కుమార్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టగా 13 నెలల 15 రోజులకు గాను హుండీ లెక్కింపు యందు నోట్ల లెక్కింపు ద్వారా రూ”9,21,610=00 నాణెముల లెక్కింపు ద్వార రూ” 57,612 ఆదాయం వచ్చినదని మొత్తం హుండీ లెక్కింపు ఆదాయం రూ''9,79,222=00 లు వచ్చినదని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్ పురేందర్ కుమార్ తెలియజేశారు.

## భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ హనుమంతరావు

అంబర్పేట, నవంబర్ 6(ఎ.ఎం.ఎస్): అంబర్ పెట్ లో బొడ్రాయి భూమి పూజ కార్యక్రమం బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. అంబర్ పెట్ ఫ్లై ఓవర్ నిర్మాణం వల్ల గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి ఫ్లైఓవర్ కిందికి వచ్చింది. దీంతో బొడ్రాయి పక్కకు తరలించేందుకు అంబర్ పెట్ మహంకాళి దేవస్థాన సమితి నిర్ణయించింది. బొడ్రాయిని ఫ్లైఓవర్ పక్కన ఉన్న స్థలంలో పునర్ ప్రతిష్టించడం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించగా మాజీ ఎంపీ వి. హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# గంజాయిని వినియోగిస్తున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు

జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 06( వుదయం ): బుగ్గారం మండలంలోని వెల్గొండ క్రాస్ రోడ్ వద్ద సరైన సమాచారంతో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరినీ పట్టుకొని వారి వద్ద నుండి 100 గ్రాముల గ%శీ%జాయిని బుగ్గారం పోలీస్ సిబ్బంది స్వాదినపరుచుకున్నారు.వివరాల్లోకి వెళితే : వెల్గొండ గ్రామానికి చెందిన గుజ్జేటి వంశీ అను అతడు గత కొన్ని నెలల నుండి గంజాయి త్రాగుటకు బానిసైనాడు, తన వద్ద ఉన్న గంజాయిని తనకు కావలసినంత త్రాగి మిగతాది ఇతరులకు అమ్మేవాడు. ఈ క్రమంలో ధర్మపురికి చెందిన తుమ్మ ఉపేందర్ అను అతనితో పరిచయం ఏర్పడినది ఇద్దరూ కలిసి వారికి కావలసినంత వారు వినియోగించి మిగతాది తమ యొక్క అవసరాలకు, జల్సాలకు గ%శీ%జాయని ఇతరులకు అమ్మేవారు. ఈరోజు కూడా ఇతరులకు అమ్మే క్రమంలో బుగ్గారం పోలీసు



వారు సరైన సమాచారాన్ని తెలుసుకొని వారిని వెల్గొండ క్రాస్ రోడ వద్ద అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బుగ్గరం ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# బదిలీపై వెళ్లిన ఎంఈఓ కు ఘన సన్మానం



బెల్లంపల్లి, నవంబర్06 (వుదయం ప్రతినిధి)
తాండూర్ మండలంలో గత 10 ఏళ్లుగా మండల విద్యాధికారిగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన వాసాల ప్రభాకర్ ను బుధవారం మండలంలోని ప్రైవేట్ పంక్షన్ హాల్లో అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు మాట్లాడుతూ. ఉద్యోగులు తమ పనిపట్ల అంకితభావంతో పనిచేసినప్పుడు గుర్తింపు లభిస్తుందని కొనియాడారు. ఇక్కడి నుండి బదిలీ అయిన అవుతున్న ప్రభాకర్ అంకితభావంతో పనిచేశారని, ఉపాధ్యాయుల మన్ననలు పొందారని అన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ. పదేళ్లు తనకు విధుల్లో సహకరించిన ఉపాధ్యాయులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎం ఈ ఓ గా బాధ్యతలు స్వీకరించిన మల్లేశం ను శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, తహశీల్దార్ ఇమ్రాన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి బాణయ్య, మాజీ ఎంపిపి లు మాసాడి శ్రీదేవి శ్రీరాములు, సిరంగి శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా, ఎంపిటిసి మోగిలి శంకర్, విద్యాభారతి పాటశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్, ఉపాధ్యాయ జెఎసి నాయకులు పాల్గొన్నారు.

# నూతన వస్త్ర పలపుష్పలంకరణ లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 6 (వుదయం ప్రతినిధి):మండలం మైలారం గ్రామానికి చెందిన కోలా సంపత్ - అనూష ల కూతురు రవిశ్రేణి నూతన వస్త్ర ఫలపుష్పలంకరణ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి రాథోడ్ సురేందర్ నాయక్ , మధుకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఎండి యూసుఫ్ , గజ్జవెల్లి ప్రసాద్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైం నేరాలపై అవగాహన.

**ఎస్ఐ తిరుపతి.**



బయ్యారం,నవంబర్06(వుదయం ప్రతినిధి): .బయ్యారం మండలంలోని ప్రజలు గుర్తింపు లేని ఫోన్ నెంబర్ లతో సైబర్ క్రైం నేరగాళ్లు ఫోన్ చేసి మన అకౌంట్ లోని డబ్బులు ఖాళీ చేస్థారని వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ తిరుపతి అన్నారు.బయ్యారం మండల కేంద్రంలోని క్రీడా మైధానంలో సైబర్ క్రైం, వాట్సప్ లింకులపై స్థానికులకు అవగహన కల్పించారు.న్యూడ్ వీడియో లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు.మొబైల్ కు అధికారులమంటూ డబ్బులు ఇవ్వాలని సైబర్ నేరస్థులు డిమాండ్ చేస్థారని అలాంటి వారి వలలో పడకుండా ముందు జాగ్రత్త వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందీ ఖాజా,సతీష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి.

**-ఎమ్ పిడిఓ విజయ లక్ష్మి.**



బయ్యారం,నవంబర్06(వుదయం ప్రతినిధి):
బయ్యారం మండలంలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే అధికారులు బుధవారం ప్రారంభించినట్లు ఎమ్ పిడిఓ విజయలక్ష్మి తెలిపారు.మండల పరిధిలో కొత్తపేట,బయ్యారం మండల కేంద్రంలో సర్వేను ఎమ్ పి డి ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలంతా సర్వే అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. అందరికీ న్యాయం చేయడం కోసమే సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాలను,అపోహలను స్థానికులు నమ్మొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



రాయపర్తి నవంబర్ 6 (వుదయం ప్రతినిధి): మండలంలోని,కొత్తూర్,బంధనపల్లి,గన్నారం,కొండూరు,మైలారం,బురహాన్ పల్లి, గ్రామంలో..తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం,రైతుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందనీ, ఎమ్మెల్యే యశస్విని ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాల్లో పాల్గొనట్లు తెలిపారు, ధాన్యం కొనుగోలుల్లో మిల్లర్లు రైతులు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు, వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు, రైతులకు ధాన్య%శీ% కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హామ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల నాయకులు సరికొండ కృష్ణారెడ్డి,నాగేశ్వరరావు,గోవర్ధన్ రెడ్డి,భూక్య సమ్మయ్య, ఉల్లెంగుల యాదగిరి,సుదర్శన్ రెడ్డి,చిర్ర మల్లయ్య,ఓరుగటి వెంకన్న,బొమ్మెర కళ్యాణ్,పీరాని ప్రవీణ్,మరియు కొత్తూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య,మైలరం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రేడ్డి ఎల్లా రేడ్డి,మద్దెల వెంకన్నా,బురహాన్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇంతలా వీరారెడ్డి, బంధన పెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్, మండల ముఖ్య నాయకులు, ఐకెపి నిర్వాహకులు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా తో ఆరోగ్యానికి ఎంతో మేలు

**అంతర్జాతీయ యోగ నిపుణులు జీవన్ రావు**



అందోల్ నవంబర్06(వుదయం ప్రతినిధి): బహుళ ప్రయోజనాలు ఉన్న సూపర్ బ్రెయిన్ యోగా తో ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని అంతర్జాతీయ యోగా నిపుణులు జీవన్ రావు విద్యార్థులకు సూచించారు. మెదక్ జిల్లా అల్లా దుర్గంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం యోగ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సూపర్ బ్రెయిన్ యోగ తో ఆరోగ్యంతో పాటు మేదస్సు ఉత్తేజమై విద్యకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మేదో సమాజ నిర్మాణానికి యోగ దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతిరోజు ప్రార్థనా సమయంలో విద్యార్థులచే యోగా చేయించడం ద్వారా విద్యార్థి లోకం సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. విద్యార్థులచే 14 రౌండ్ల సూపర్ బ్రెయిన్ యోగ చేయించారు. రాష్ట్ర అంతర్జాతీయ సదస్సులో బ్రెయిన్ యోగ అంశంపై సమర్పించిన పరిశోధన పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ కు అందజేశారు. విద్యార్థులు అడిగిన సందేహాలకు సమాధానాలతో నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఉపన్యాసకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ యోగా నిపుణులు అందే జీవన్రావు జిల్లాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా బ్రెయిన్ యోగ అంశంపై అవగాహన కల్పించడం అభినందనీయమని కొనియాడారు.

యోగా ఆరోగ్యానికి ఎంతో మేలని, ఏకాగ్రత పెరిగి చదువుకు ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా యోగా నిపుణులు జీవన్ రావు ను ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తుకారం, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# ఈదునూరి యాకయ్య మాదిగ దళితరత్న అవార్డు గ్రహీత. ఏం అర్ పి. ఎస్ .( టి జి ) రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు



చెన్నరావుపేట. నవంబర్06(వుదయం ప్రతినిధి): వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి పుట్టినరోజు సందర్భంగా ఇంటి ఆవరణలో జాతీయ అవార్డు గ్రహీత, వన ప్రేమికుడు. నల్లగొండ సమ్మయ్య కలిసి మామిడి మొక్కను నాటడం జరిగినది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు వాహనాల ద్వారా గాని, టపాసుల కారణాల వల్ల గాని, కాలుష్యం ఏర్పడి కొత్త కొత్త రోగాలను సృష్టిస్తూ మానవ మనుగడ లేకుండా కొత్త కొత్త వ్యాధులను సృష్టిస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో ప్రతి ఒక్కరూ తన వంతు కర్తవ్యంగా ఇంట్లో ఏ శుభ కార్యక్రమం జరిగిన దాని గుర్తింపుగా మన కర్తవ్యంగా ఏదైనా మొక్క నాటి కాలుష్యాన్ని నిర్మూలించి చెడుగాలని ఆకర్షించి మంచి గాలిని అందించడానికి చెట్లు తోడ్పడుతాయి అన్నారు. అట్లాగే ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పరిపూర్ణ ఆరోగ్యంతో కుటుంబ సమేతంగా నిండు నూరేళ్లు కలిగి ఉండాలని భగవంతుని వేడుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ సమ్మయ్య జిల్లాలోనే కలుషితమైన కాలుష్యాన్ని పారద్రోలాలనే దృఢ సంకల్పంతో నెక్కొండ మండలంలో, నియోజకవర్గంలో, ఎలాంటి కార్యక్రమాలు జరిగినా అక్కడ పాల్గొని కొన్ని వేల మొక్కలు ప్రభుత్వ అధికారులు తరపున మరియు రాజకీయ నాయకులు, రాష్ట్ర మంత్రివర్యులు అందరితోటి మొక్కలు నాటించి తాను స్వయంగా వేల మొక్కలు నాటి మొక్కల చుట్టూ ముళ్ళ కంచన ఏర్పాటు చేసి పోషణ చేయడం కూడా జరుగుతుంది. జిల్లా మరియు రాష్ట్ర లెవెల్ లో అవార్డులు పొంది,అందరి మన్ననలను పొందడం జరిగింది. కాబట్టి వన ప్రేమికుడు అయినటువంటి నల్లగొండ సమ్మయ్య ను మునుముందు అతడి శ్రమ స్వయంకృషిని గుర్తించి ఉన్నతాధికారులు మరియు రాష్ట్ర మంత్రివర్యులు సమ్మయ్య ను గుర్తించి ప్రోత్సహిస్తూ ఇంకా మునుముందుకు నడిచే విధంగా అతని కృషిని గుర్తించి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించినట్లయితే మునుముందు కాలుష్యాన్ని నిర్మూలిస్తూ మొక్కలను ఎక్కువ మొత్తంలో నాటి చెట్లను పెంచే విధంగా చేసి మంచి వాతావరణాన్ని అందించే విధంగా కృషి చేయాలని యం అర్ పి ఎస్ ( టి జి ) రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు నల్లగొండ సమ్మయ్య ను అభినందించడం జరిగింది.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**కొనుగోలు కేంద్రాల్లోనే**
**రైతులకు మద్దతు ధర**
**ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో తెలంగాణ దేశానికి ఆదర్శం**



ధర్మపురి,నవంబర్ 06(వుదయం విలేఖరి): రైతు సంక్షేమమే పరమావధిగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు నిదర్శనమే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధ వారం ధర్మపురి పట్టణంలోని స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మన్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా పరిపుష్టి చెందడానికి సన్న ధాన్యానికి 500 రూపాయల అదనపు మద్దతు ధర అందిస్తుం దని అన్నారు.రైతులు వరి ధాన్యాన్ని దళారులకు విక్రయిం చకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, వైస్ ఛైర్మన్ సంఘం నర్సింహులు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేముల రాజు, నేరెళ్ళ గ్రామ శాఖ అద్యక్షుడు కాసారపు బాలాగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, కాంగ్రెస్ నాయకులు, రైతులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలి :జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్,నవంబర్ 6,వుదయం ప్రతినిధి:సమగ్ర కుటుంబ సర్వే లో ప్రజలు భాగస్వాములై ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా కోరారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఉకల్ హావేలి గ్రామంలో, నర్సంపేట మండలం పాత మగ్దుంపురం గ్రామములో, చెన్నారావుపేట మండలం అమినాబాద్ గ్రామంలో, పర్వతగిరి మండల కేంద్రంలో క్షేత్ర స్థాయిలో గృహాల గుర్తింపు, స్టిక్కరింగ్ ప్రక్రియను పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు గణకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని పరిశీలించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడ పైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. పత్రంలో ఉన్న ప్రశ్నలను సరిగ్గా నింపుతున్నారా లేదా అని ఫామ్ ను తీసుకొని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి ఇంటిలోని ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ ఓపికతో ప్రతి కుటుంబం నుండి స్పష్టత కలిగిన సమాధానాలను సేకరించాలని, సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమాని వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని, వారికి అర్థం అయ్యే విధంగా తెలియజేయాలని సూచించారు. నింపిన షెడ్యూల్ ఫారం జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ
డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు.

సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదటి దశలో నేటి నుండి ఈ నెల 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, రెండవ దశలో ఈ నెల 9వ తేదీ నుండి సర్వేచేసి ప్రతి కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని సమగ్ర సర్వే షెడ్యూల్ ద్వారా సేకరిస్తారని తెలిపారు.
జిల్లాలోని 3 అర్బన్ (జిడబ్ల్యూ ఎంసీ, వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీ లు), 11 మండలాల్లోని మొత్తం సుమారు 2 లక్షల 64 వేల ఇండ్ల సర్వే నిర్వహణకు 1841 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసి సర్వే నిర్వహణకు 1841 మంది ఎన్యూమరేటర్లను నియమించామని, రిజర్వ్ లో 184 మందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పర్యవేక్షణకు 184 మంది, రిజర్వ్డ్ లో 20 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు,
గ్రామ పంచాయతీ కార్యదర్శులు,
విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా కేటాయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పి సీఈఓ సర్వే నోడల్ అధికారి రామిరెడ్డి, సిపిఓ గోవింద రాజన్, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, గణకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసుకోవాలి



మందమర్రి, నవంబర్ 6 (వుదయం విలేకరి): మందమర్రి లోని ప్రాణహిత కాలనిలో గత కొంత కాలంగా కొద్దిమంది యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడి కాలనిలో చాలా న్యూసెన్స్ చేస్తున్నారు.కావున కాలనీ లోని ప్రజల రక్షణ కోసం కాలనీ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించుకున్నారు .ఈ కార్యక్రమం కొరకు ప్రాణహిత కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు. మంద వేణుగోపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు మందమర్రి ఎస్ ఐ ని బుధవారం రోజు మందమర్రి పోలీస్ స్టేషన్లో కలిసి పోలీస్ డిపార్ట్మెంట్ వారి సహాయం కావాలని ఎస్ ఐ కి విన్నవించుకున్నారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల ప్రజలు మీ మీ ఏరియాలో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసుకున్నట్లయితే సమాజం లో జరిగే నేరాలను నివరించుకోవచ్చు .కావున అందరూ తప్పకుండా వారి వారి ప్రాంతాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మందమర్రి ఎస్ ఐ కోరారు .

# చెడు వ్యసనాలకు యువతి యువకులు విద్యార్థులు దూరంగా ఉండాలి.

**చదువులపై అవగాహన పెంచుకోవాలి.**
**డ్రగ్స్ సైబర్ క్రైమ్ పై విద్యార్థులకు అవగాహన.**
**దుగ్గొండి సీఐ సాయిరమణ.**



ఖానాపురం నవంబర్ 6 వుదయం ప్రతినిధి. యువతి యువకులు విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువులపై అవగాహన పెంపొందించుకోవాలని దుగ్గొండి సర్కిల్ సీఐ సాయిరమణ యువతి యువకులకు విద్యార్థులకు తెలిపారు. మండలంలోని అశోక్ నగర్ గ్రామ శివారులో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సైనిక్ స్కూల్లో ప్రిన్సిపల్ గట్ల సురేందర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా దుగ్గొండి సర్కిల్ సీఐ పాల్గొని సైనిక్ స్కూల్ లోని విద్యార్థులకు చెడు వెసనాలపై, డ్రగ్స్, సైబర్ క్రైమ్ లపై, గంజాయి సిగరెటు, మత్తు, పదార్థాలపై అవగాహన కల్పిస్తూ, యువత ప్రశాంతత కోసం సిగరెట్ తో ప్రారంభమై మందు,
గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువతి యువకులు విద్యార్థులు బానిసలు అవుతున్నారని తెలుపుతూ, చెడు వ్యసనాలకు అలవాటు పడి యువతి యువకులు విద్యార్థులు వారి ఆరోగ్యని వారే నాశనం చేసుకుంటున్నారని సీఐ ఆవేదన వ్యక్తం చేస్తూ, యువతి యువకులు విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మనసు ప్రశాంతత కోసం యోగా, మెడిటేషన్, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర ఆటలపై దృష్టి పెడితే ఆరోగ్యంతో పాటు మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలుపుతూ,మొబైల్ ఫోన్ వినియోగం వలన అనుకోకుండా మనమే దొంగను స్వయంగా ఆహ్వానిస్తున్నామని ఎన్నో అంశాలను అర్థమయ్యే రీతిలో సీఐ విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మోసాలు జరిగినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసినట్లయితే సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉన్నత స్థానాలను అధిరోహించి చదువుకుంటున్న స్కూలుకు కళాశాలకు ఉపాధ్యాయ బృందానికి కన్న తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు యువతి యువకులకు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిహెచ్ రఘుపతి, సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాసస్వామి, ఉపాధ్యాయ బృందము పోలీస్ సిబ్బందిసైనిక్ స్కూల్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.